


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 11 | జూన్ | 2025 | పేజీలు : 20






# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా

సమావేశంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్,10, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో మిగతా 2లో..

# భారీ వర్షాల కోసం రైతుల ఎదురుచూపు


మేనెల వరుస వర్షాలతో ముందే.. సాగుకు సన్నద్ధమైన రైతాంగం

విత్తనాలు నాటేందుకు దుక్కులు సిద్ధం... మృగశిర కార్తె పై రైతన్నల ఆశలు



గణపురం రూరల్ జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య: దుక్కులు సిద్ధం చేసుకుని భారీ వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు మే నెల లో కురిసిన భారీ వర్షాలతో రైతులు దుక్కులను సిద్ధం చేసుకున్నారు. గత నెలలో కురిసిన అడపాదడపా వర్షాలతో భూములను దుక్కి చేసి, పత్తి విత్తనం వేయడానికి అనువుగా మిగతా 2లో..

## రామప్పదేవాలయం ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు



5 లో

## ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రి సురేఖ

బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలపై స్పందించిన మంత్రి సురేఖ

సమస్యను సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి

మంత్రి సురేఖ విజ్ఞప్తికి రూ. 50 లక్షలు కేటాయించి తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులకు పొన్నం ఆదేశం

2 లో



నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై

## సమాచారం ఇవ్వండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2 లో

## సైకిళ్లపై పోలీసుల పెట్రోలింగ్



2లో..

## అసంపూర్తి రోడ్డుతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తుల ఆందోళన

రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి

5 లో



## వరుస దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులు

ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

వారి నుండి రూ.37,95 260 విలువైన సొత్తు స్వాధీనం

15 రోజుల్లో దొంగతనాల కేసులను ఛేదించిన భూపాలపల్లి పోలీసులు

వివరాలను వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు

4 లో



# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి





మొదటి పేజీ తరువాయి..

ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డు లను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య



ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని తెలిపారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలని పేర్కొన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.



ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని , అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతుల కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని అన్నారు.ఆసుపత్రి కి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని, ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల కోసం రైతుల ఎదురుచూపు

మొదటి పేజీ తరువాయి..

'అచ్చు' వేస్తున్నారు. రోహిణి కాలంలో విత్తనం చేస్తే మంచి పంట పండుతుందని, ఈసారి తొలకరికి ముందే రోహిణి కార్తె లోనే విత్తనం వేసేందుకు అవకాశం ఉందని రైతులు భావించారు కానీ వర్షాలు పడకపోవడంతో రైతులు నిరాశ చెందారు. మృగశిర కార్తె మొదటి రోజున వాతావరణంలో మార్పులు జరిగినప్పటికీ వర్షాలు పడకపోవడంతో విత్తనాలు వేయడం ఆలస్యం అవుతుందని రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా కొన్ని గ్రామాల్లో జూన్ చివరి వారంలోని కొందరు రైతులు పత్తి విత్తనాలు నాటారు. మృగశిర కార్తెలో భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఎదురుచూస్తున్నారు.




## ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రి సురేఖ

వరంగల్ టౌన్, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఏనుగులగడ్డ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఎండలో నిలబడి వేచిచూస్తున్న ప్రయాణికుల దీర్ఘకాలిక కలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సాకారం చేశారు. ఏనుగులగడ్డలో ఆర్టీసీ బస్సు షెల్టర్ లేక పోవడంతో అక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రయాణికులకు నిలువ నీడ కరువైందని,ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయల్సి వస్తుందని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరే పరకాల, ములుగు, నర్సంపేట, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాల వైపుగా ప్రయాణం కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఏనుగులగడ్డ బస్టాప్ నుంచి నిత్యం పదుల సంఖ్యలో వెళ్తుంటాయని, గతంలో ఈ ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు షెల్టర్ ఉండేదని, కానీ కాలక్రమేణ బస్సు షెల్టర్ కనుమరుగు కావడంతో ఇక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు నిలువ నీడ లేకపోవడంతో పాటు కనీసం కూర్చునే వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, పెద్ద సంఖ్యలో ప్రజలు దుకాణాల ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డు పైనే బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారని సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ విషయాలను సుదర్ఘీంగా వివరిస్తూ ప్రత్యేకంగా మంత్రి లేఖ రాశారు. మంత్రి సురేఖ అభ్యర్ధన లేఖకు ఆయన వెంటనే స్పందించి, ఏనుగులగడ్డ లో తక్షణమే బస్టాండ్ నిర్మించేందుకు కావాల్సిన నిధులు 50 లక్షలు కేటాయించి తగిన ఏర్పాట్లు చూడాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తమ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సమస్యలపై స్పందించినందుకు తన సహచర మంత్రి పొన్నం ప్రభాకరుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కాగా, తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కారం దిశగా కృషి చేసినందుకు మంత్రి సురేఖకు స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై సమాచారం ఇవ్వండి

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో ఉంచుకొని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ గల నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపించినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిళ్లపై పోలీసుల పెట్రోలింగ్

భీమదేవరపల్లి, జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య): సైకిళ్లపై పోలీసులు పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ దివ్య తన సిబ్బందితో సైకిళ్లపై పెట్రోలింగ్ నిర్వహించారు. వంగర, రత్నగిరి తదితర గ్రామాల్లో ప్రజలకు డ్రగ్స్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఖర్చును ఆదా చేయడం కోసం, పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడం లో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని ఎస్ఐ దివ్య పేర్కొన్నారు.



## ఆలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం

గీసుగొండ జూన్ 10 మేజర్ నేర (సూర్య) : సంగెం మండలంలోని చింతలపల్లి(స్టేషన్) గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి కొండా దంపతుల ఆదేశాల మేరకు ధర్మారంకు చెందిన బొల్లం శివ కుటుంబ సభ్యులు తమ వంతుగా రూ.25,116 దేవాలయ కమిటీ సభ్యులు కుమారస్వామి,రాజు రవీందర్, శ్యామ్,కుమర్ లకు అందచేశారు.

## మృతురాలి కుటుంబానికి బాలకిషోర్ రెడ్డి ఆర్థికసాయం



గీసుగొండ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): నందనాయక్ తండా గ్రామ పంచాయతీలోని గొప్య తండాకు చెందిన మాజీ వార్డు సభ్యులు బాధవత్ లలిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలిసిన అల్లం బాలకిషోర్ రెడ్డి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ మృతురాలి కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు బాధవత్ అమ్మి పంతులు,కేలోత్ సరోజస్వామీచౌ హన్,బదవత్ బాలోజీ,చెంద్రభాను, వంకుడోతూ తిరుపతి,దునికి కొమురయ్య,కేలోత్ రవి,బాధవత్ కృష్ణ, రవి,పాపనాయక్,లచ్చిరామ్,మంగ్య, రమేష్,రవీందర్ ,సద్య ,సింహాద్రి,శ్రీకాంత్, పాల్గొన్నారు.

## 12 న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### విగ్రహావిష్కరణ పనులను పరిశీలించిన కమిటీ నాయకులు



తాడ్వాయి జూన్ 10మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రములోని బస్టాండ్ ప్రాంగణం లోజూన్ 12 న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కమిటీ నాయకులు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజా సంఘాల నాయకులు,దళిత సంఘాల నాయకులు ,ఉపాధ్యాయులు, మేధావులు, కవులు,కళాకారులు , మహిళలు,విద్యార్థులు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బండారి చంద్రయ్య ,ప్రధాన కార్యదర్శి వావిలాల రాంబాబు,మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్,మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్,కార్యదర్శి గజ్జల రాజశేఖర్,శ్రీకాంత్,ఇర్ప శ్రీను,కంది సమ్మయ్య ,ఇర్ప వెంకటేశ్వర్లు,వట్టి రమేష్, మైపాల్ రెడ్డి ,లక్ష్మి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలను నిరూపించడానికి ప్రజల సమక్షంలో

# బహిరంగ చర్చకు మేము సిద్ధం..! మీరు సిద్ధమా..!

### అక్రమ ఇసుక లారీని పట్టుకున్నందుకు గిరిబాబును బదిలీ చేయించింది వాస్తవం కాదా..!

### కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాణం చేయగలరా..!

### మాజీ జెడ్పీటీసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి



తాడ్వాయి జూన్ 10మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలు చూపించడానికి మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమేనా అని మాజీ జెడ్పీటీసి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటా పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నటువంటి అంకంపల్లి గ్రామపంచాయతీ,గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి మినహా మండలంలో ఏ గ్రామ పంచాయతీలో అర్హులు అయినటువంటి అత్యంత పేదలకు ఇండ్లు ఇవ్వకుండా అనర్హులకు కాంగ్రెస్ కార్యకర్తలకు, భూమి ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి అక్రమాలను అవినీతిని నిరూపించడానికి బిఆర్ఎస్ పార్టీ గా మేము సిద్ధం?? మీరు సిద్ధమా?? అని ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతున్నాను మీరు సిద్ధంగా ఉన్నట్లయితే తేదీ సమయం మీరే నిర్ణయించండి. మేము రావడానికి సిద్ధం అన్నారు.మేడారం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.కానీ వాస్తవంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటినుండి ఇసుక అక్రమ తరలింపు వాస్తవం కాదా ఇట్టి విషయంలో అక్రమ తరలింపుకు అడ్డుకున్న ఎమ్మార్వో గిరిబాబును బదిలీ చేసింది వాస్తవం కాదా? ఇది వాస్తవం కాకపోతే మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల మీద ప్రమాణం చేయగలరా లేక పోతే మేము ప్రమాణం చేయడానికి సిద్ధం? అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య,మాజీ కోఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్,మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహులు,మాజీ ఎంపిటీసి దానికి నరసింహారావు, మాజీ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, మాజీ అధ్యక్షులు నూశెట్టి రమేష్,నాలి నాగేశ్వరరావు, నాలి రమేష్, పాయం సమ్మయ్య, బీసీ సెల్ మండల నాయకులు గండుబిక్షపతి, మాజీ ప్రధాన కార్యదర్శి వహీద్, రామిల్ల లాలయ్య, రజాక్ ,అరేంకృష్ణ, మటన్ శోభన్,లంజపల్లి వెంకటేష్ ,లంజాపెల్లి రాంబాబు, గడ్డం వెంకన్న, బందెల తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు



హనుమకొండ, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజీ ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.




### ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో

## వైభవంగా అంగారక చతుర్థి

### ఉదయం నుంచి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు

### పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

గీసుగొండ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): జ్యేష్ఠ మాసం మంగళవారం చతుర్థి సరియగు భౌమ చతుర్థి (అంగారక చతుర్థి )రోజు ప్రసిద్ధమైన ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ శ్రీమాన్ సుదర్శనాచార్యులు మాట్లాడుతూ స్వామి వారికి ఉదయం నుండి ప్రత్యేకమైన అభిషేకాలు, అర్చనలు,పూజలు నిర్వహించినట్లు తెలిపారు.సుబ్రహ్మణ్య స్వామి వారి ఆరాధనకు విశిష్టమైన రోజని అన్నారు. ఈ ప్రత్యేక మైన రోజు స్వామి వారికి పూజలు చేస్తే కాల సర్ప దోష నివృత్తికై,నిష్ఫల కార్య సంసిద్ధికి, సంతానానికి, ఋణ బాధా పరిహారానికి, ముఖ్యంగా అనుకోని బాధలు,శత్రు బాధలు, నేటి రోజుల్లో నర దృష్టి తో పడే బాధలు ఆరోగ్య సిద్ధి,అనారోగ్య పరిహారానికి అంగారక చతుర్థి అద్భుతమైన రోజన్నారు. భౌమ చతుర్థి సందర్భంగా ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేక, అర్చన,అలంకరణ చేసినట్లు తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు.





## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 21 వ తేదీన మినీ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు.11వ అంతర్జాతీయ యోగా ఉత్సవాల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ ప్రాణ యామం తోపాటు ధ్యానం చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చునని తెలిపారు. తద్వారా నిత్యం ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన మినీ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా అధికారిని డాక్టర్ మమత, డిపిఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పటిష్ట భద్రత పర్యవేక్షణలో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎం లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలు, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు ప్రసాదరావు, సంబంధిత శాఖ అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు, రజనీకాంత్, శ్యాంసుందర్, లక్ష్మణ్, ఎండి. నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.








# వరుస దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 10 మేజర్ న్యూస్: జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నఅంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు తెలిపారు .మంగళవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన దొంగతనా లకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.గత నెల రోజుల వ్యవధిలో గణపురం, భూపాలపల్లి , మణుగూరు ప్రాంతాల్లో రాత్రిపూట తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి పట్టుబడ్డ ముఠా వరుస దొంగతనాలు పాల్పడినట్టు తెలిపారు. వరుస దొంగతనాలపై గణపురం, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేయగా ఈ విషయమై జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వరస దొంగతనాలను కట్టడి చేయడానికి భూపాలపల్లి సబ్ డివిజనల్ అధికారి ఏ సంపత్ రావుఆధ్వర్యంలో చిట్యాల సీఐ మల్లేష్, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ , సిసిఎస్ సీఐ వెంకటేశ్వర్లు కలిసి ఒక ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.ఈ ప్రత్యేక బృందాలు వారి సిబ్బందితో కలిసి గత 15 రోజులుగా పూర్తి నిఘా ఏర్పాటు చేసి సాంకేతికతను, సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ లను ఉపయోగించి పక్కా సమాచారంతో మంగళవారం గణపురం ఎస్ఐ కి వచ్చిన సమాచారంతో తన సిబ్బందితో మైలారం గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఎట్రిగా కారు ని ఆపే ప్రయత్నం చేస్తుండగా వారు తప్పించుకునే ప్రయత్నం చేశారు దీంతోసిబ్బంది అప్రమత్తమై కారు ను అందులో ఉన్న ఆరుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు తెలిపారు. చోరీలకు పాల్పడిన వారిలో దొరిశెట్టి స్వామి నిరంజన్ కాల్ మార్క్స్ కాలనీ భూపాలపల్లి, మేన శివ సిరిసిల్ల, వాంకుడోత్ సాయికుమార్ సారపాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రమేష్ మేడ్చల్ మల్కాజిగిరి, షేక్ బాబావలి గుంటూరు, అజయ్ పెద్దపల్లి జిల్లాల వారిని విచారించగా దొరిసెట్టి స్వామి నిరంజన్ తండ్రి శంకర్, వృత్తి: హోటల్ వ్యాపారం, నివాసం జంగేడు గ్రామం భూపాలపల్లి జిల్లా అనే వ్యక్తి హోటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి ఉద్యోగం కోసం చూస్తుండగా, ఉద్యోగం రాకపోవడంతో తాగుడుకు జల్సా లకు అలవాటు పడి డబ్బులు లేకపోవడంతో గతంలో దొంగతనాలు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చి నట్లు డి.ఎస్.పి తెలిపారు. చివరిసారిగా 2024 సంవత్సరంలో ఆగస్టు నెలలో గోదావరిఖనిలో దొంగతనం చేసి అక్కడి పోలీసులకు దొరకగా అతన్ని



కరీంనగర్ జైలుకు అక్కడి నుండి ఖమ్మం జైలుకు మార్చి నట్లు తెలిపారు. అతను జైల్లో ఉన్న సమయంలో వేర్వేరు కేసుల్లో జైలుకు వచ్చిన పెద్దపల్లి ఏరియాకు చెందిన నేరేడుపట్ల అబయ్, సిరిసిల్లకు చెందిన మ్యాన శివ, కారంపూడి, గుంటూరు కు చెందిన బాబా వలి. సారపాక కు చెందిన వాంకుడోత్ సాయికుమార్ , క్రిప్టోకరెన్సీ కేసులో అరెస్టై వచ్చిన హైదరాబాద్ కు చెందిన కొరిమిళ్ళ రమేష్ లు పరిచయమై అతనికి మంచి మిత్రులుగా మారినట్టు తెలిపారు. అతను జైలు నుంచి విడుదల అయిన తర్వాత కురిమిళ్ళ రమేష్ హైదరాబాద్ లో వుండగా అతని దగ్గరికి వెళ్ళి రెండు మూడు రోజులపాటు అతనితో పాటు హైదరాబాదులో ఉండి, అతనితో ఉన్న సమయంలో కుటుంబ పరిస్థితి అతనికి తెలియజేసి, తను నాతో పది లక్షల రూపాయలు నా దగ్గర ఉన్నట్లయితే లైఫ్ సెటిల్ చేస్తానని నాకు చెప్పినట్లు తెలిపారు. నేను ఎలాగైనా పది లక్షలు రూపాయలు సంపాదించాలని ఆలోచన గతంలో దొంగతనాలు చేశాడని, అదే పని చేస్తే డబ్బులు ఈజీగా సంపాదించవచ్చు ని రమేష్ తో చెప్పగా, అందుకు అతను కూడా ఒప్పుకొని తనతో కలిసి దొంగతనాలు చేద్దామని ఒప్పుకున్నట్లు తెలిపారు. గతంలో జైల్లో ఉన్న సమయంలో పరిచయమైనా శివసాయి, అజయ్ బాబావలీ లను కూడా కాంటాక్ట్ చేసిఅందరు కలిసి చేసి డబ్బులు సంపాదించి జీవితంలో స్తిరపడుదామనుకుని అందరూ కలిసి ధొరిశెట్టి శంకర్ సహకారం తో గత నెల 8 వ తేదీ నుండి నుండి 30 వ వరకు గణపురం, భూపాలపల్లి మణుగూరు ఏరియాలలోని సింగరేణి క్వార్టర్స్ లను లక్ష్యంగా చేసుకొని వాటిలో కెమెరాలు ఉండవని ,దొరక్కుండా ఉండవచ్చని ఆలోచించుకొని దాదాపు 20 క్వార్టర్స్ లో ఇంటికి గల తాళాలను పగలకొట్టి లోపల బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసి బంగారు వస్తువులను వెండి వస్తువులను, మూడు బండ్లను, రెండు టీవీలను, ఒక హోమ్ థియేటర్, ఒక లాప్ టాప్ లను దొంగలించి నోట్లు తెలిపారు.దొంగలించినవస్తువులను ఇన్నిరోజులు దొరిశెట్టి శంకర్ వద్ద ఉంచి వాటిని వరంగల్ హైదరాబాద్ ఏరియాలో అమ్మడం కోసం మంగళవారం ఉదయం భూపాలపల్లి నుండి బయలుదేరి వెళుతుండగా గణపురం ఎస్సై రేఖ అశోక్ అతని సిబ్బంది వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి బంగారు వస్తువులను స్వాధీనపరుచుకుని అక్కడినుండి భూపాలపల్లి లోని దొరిశెట్టి శంకర్ వద్ద మిగిలిన వస్తువులని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు.

### 37, 95,260 లక్షల సొత్తు స్వాధీనం...

చోరీకి పాల్పడిన అంతర్ జిల్లా దొంగల ముఠా నుంచి 37.15 తులాల బంగారం, 2.125 కిలోల వెండి, మూడు ద్విచక్ర వాహనాలు, 2 టీవీలు 1 లాప్టాప్, ఒక హోమ్ థియేటర్ తో పాటు గ్యాస్ సిలిండర్ వంట సామాగ్రిలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సులు మచ్చ సాంబమూర్తి రేఖ అశోక్, భాస్కర్ రమేష్ ల తోపాటు కానిస్టేబుళ్ల సిబ్బంది పాల్గొన్నారు.



# భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**మండలాల్లో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లాలోని మండలాల్లో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అప్లికేషన్లను భూభారతి పోర్టల్ లో ఆన్లైన్ చేయాలన్నారు. వచ్చిన సాదా బైనామా అప్లికేషన్లను విచారించి సిద్ధంగా ఉంచాలన్నారు. భూభారతి సదస్సులలో వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించే చర్యల్లో భాగంగా తగినంత సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రతి అప్లికేషన్ ను భద్రంగా భద్రపరచాలన్నారు. అప్లికేషన్ తో పాటు దరఖాస్తుదారులు సమర్పించిన ఆధారాలను సరిచూసుకొని పరిష్కారానికి తదుపరి చర్యల నిమిత్తం పంపించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో కేటగిరీలుగా విభజించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, భూమి కొలతలు శాఖ ఏడీ శ్రీనివాసులు, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు తదితరు లు పాల్గొన్నారు.



## సఖి కేంద్రం ప్రారంభోత్సవ ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం త్వరలోనే ప్రారంభించే విధంగా ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. భవన ప్రాంగణంతో పాటు కార్యాలయ గదులను పరిశీలించారు. భవనంలో కార్యాలయాల ఏర్పాటు, వసతుల కల్పన, తుది దశ పనుల గురించి ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి జయంతిలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పుడున్న చోట నుండి నూతనంగా నిర్మించిన భవనంలోకి సఖి కేంద్రాన్ని తరలించాలన్నారు. సఖి కేంద్రానికి వచ్చే మహిళలకు కార్యాలయం గురించి తెలిసే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సఖి కేంద్రం కోఆర్డినేటర్ హైమావతి, ఆర్ అండ్ బి డీఈ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తి రోడ్డుతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 10 (మేజర్ న్యూస్) : జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఇంచేన్ చెరువుపల్లి గ్రామంలోని రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. అసంపూర్తి రోడ్డుతో ప్రాణాలు పోతున్న ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదంటూ స్థానిక గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. విలేజ్ హెల్పింగ్ హాండ్స్ టీం తో పాటు, గ్రామస్తులు మంగళవారం అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై బైఠాయించి తమ నిరసనలు తెలియజేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలంటే రోడ్డుపైన బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి అధ్వానంగా అగమ్య గోచరంగా మారిందని అంబులెన్స్ రావాలన్న గర్భిణీ స్త్రీలు వెళ్లాలన్న అత్యవసర వైద్య సేవలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.

## పండగ వాతావరణంలో పాఠశాలల పునః ప్రారంభం చేయాలి

**పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**




పరకాల, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: పండుగ వాతావరణం లో పాఠశాల ల పునః ప్రారంభం చేయాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. జూన్ 12 న పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పాఠశాలను అందంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలో పునః ప్రారంభం చేయాలని సూచించారు .ప్రతి పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ ఆశా ,పేరెంట్స్ కమిటీ సభ్యులు ,విఓ, లైన్ మెన్ లతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనానికి సంబంధించి బియ్యం ఇతర దినుసులు సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే స్కూల్ యూనిఫాం నోట్ బుక్స్ పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు, నీటి సరఫరా ఎలక్ట్రిసిటీ మొత్తం సరిగా ఉండేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సిబ్బందిని పంపించి పాఠశాల పరిసరాలను మొత్తం శుభ్రం చేయాలని తెలిపారు.

## రామప్పదేవాలయం ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు



వెంకటాపూర్(రామప్ప) జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను మంగళవారం ఎంసీ హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో శిక్షణ పోందుతున్న ట్రైనీ ఐఏఎస్ లు తెలంగాణ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపం లో ఈవో బిళ్ళ శ్రీనివాస్ శేషావస్త్రాలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట ఎంసీ హెచ్ ఆర్ డి అధికారులు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, రెవెన్యూ సీనీయర్ అసిస్టెంట్ రాజు, టూరిజం గైడ్ వెంకటేష్, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు న్యాయం



**ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకే ఇండ్లు నిర్మించుకోవాలి**

**ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటి నిర్మాణంకోసం పోటీ పడొద్దు..**

**ఇళ్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**తల్లి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి**

**మొగిలిచర్లలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**గొర్రెకుంటలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ..మొగిలిచర్లలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ**



గీసుగొండ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం మొగిలిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో 63 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ.5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంసూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,అలాగే ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ,ఇందిరమ్మ కమిటీలో ఉన్నవారు ఇళ్ళు లేని వారిని గుర్తించాలని,కమిటీలో ఉన్నవారు ఇంటి నిర్మాణం కోసం పోటీపడొద్దని తెలిపారు.తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే సంక్షేమ పథకాలకు అర్హులని ప్రకటిస్తే అనర్హులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అధునాతన పాఠశాల భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు.కాగామొగిలిచర్ల రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసే క్రమంలో విధివిధానాలకు సంబంధించిన (అనెక్స్చర్) అనుబంధ పత్రం లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లబ్ధిదారులకు మంజూరి పత్రాలు ఇచ్చే ముందు అనుబంధ పత్రం ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయని అన్నారు.జీతాలు తీసుకోవడమే తెలుసా?పనులు చేయరా అని మందలించారు.మీరు చేసే నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అధికారులపై ఆగ్రహించారు.అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు.కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,హౌసింగ్ ఏఈ జగదీశ్వర్,ఆర్ ఐ,కాంగ్రెస్ నాయకులు కొండేటి కొమురారెడ్డి,ల్యాదల్ల సంపత్,ల్యాదల్ల సుదర్శన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా ఝాన్సీ రెడ్డి ఎంపిక

**ఝాన్సీ రెడ్డి నియామకంతో పాలకుర్తి నియోజకవర్గం లో అంబరాన్ని అంటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు**



తొర్రూర్ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమించడంతో పాలకుర్తి నియోజకవర్గం లో అంబ



రాన్ని అంటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు. మంగళవారం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సీ రెడ్డికి నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి. వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున నిరాజనం పలికారు. డీజే మోతలతో, కళాకారుల, డాన్స్ లతో కార్యకర్తలు నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అయినా ఝాన్సి రాజేందర్ రెడ్డి నీ అధిష్టానం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి పాత10 పెట్టడం అభినందనీయమని, పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఝాన్సీ రెడ్డి ఎంపికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన టీపీసీసీ వైస్ ప్రెసి డెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని. అధిష్టానం నాపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేసి కార్యకర్తల సమ స్యలపై నిరంతరం కృషి చేస్తానని, ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**నగర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయి పరిశీలన**

హనుమకొండ, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని భద్రకాళి బండ్ తో పాటు బి ఆర్ నగర్, మడికొండ, కడిపికొండ, గోకుల్ నగర్ ప్రెసిడెన్సీ స్కూల్, రాజాజీ నగర్ కల్వర్టు తదితర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పైన 90 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందని, డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఫినిషింగ్ వర్క్, గ్రానైట్ వర్క్, లైటింగ్ తో పాటు ఎంట్రెన్స్ గేట్ పనులను వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంధం చెరువు ప్రాంతంలోని రోడ్డు పనులు, సుబేదారి ప్రాంతంలోని డొమినోస్ వద్ద కొనసాగుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు, బి ఆర్ నగర్ లో స్మార్ట్ సిటీ అంతర్గత రోడ్ పనులను కడిపికొండ, మడికొండ ప్రాంతాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ములుగు రోడ్డు ప్రాంతం లో రోడ్డు నిర్మిత పనులు గోకుల్ నగర్ లో తిరుమల బార్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ,ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, డిఈ లు రవి కిరణ్ ,రాజ్ కుమార్ , ఏ ఈ లు రాగి శ్రీకాంత్ ,నరేష్ ,స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్, ఓలేటి లక్ష్మారెడ్డి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు నిర్వహించాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### వాహన షెడ్డు ను ఆకస్మికం గా తనిఖీ చేసిన మేయర్

హనుమకొండ, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: యుద్ధప్రాతిపదికన వాహనాల మరమ్మత్తులు జరగాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం జీడబ్ల్యూఎంసి హన్మకొండ లోని బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త తరలింపు వాహన మరమ్మతులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతంగా మరమ్మతులు చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మరమ్మతులకు గురైన 41 స్వచ్ఛ ఆటోలు, 9 ట్రాక్టర్లు, 4 డంపర్ పెసర్లు, 4 జెసిబిలు, 2 హిటాచీలు, 4 కాంపాక్టర్ల కు వారంలోగా మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. రిపెరింగ్ కోసం షో రూమ్ వెళ్లిన పెద్ద వాహనాల మరమ్మత్తుల స్థితిగతులను తెలుసుకొని త్వరితంగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. స్వచ్ఛ ఆటో లకు అమర్చిన మైకులు సరిగా పనిచేస్తున్నాయో లేవో పరిశీలించి అవసరం మేరకు రిపేర్లు చేయించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించిన కార్యక్రమాలను స్వచ్ఛ ఆటో మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చెత్త తరలింపు లో జాప్యం కలుగకుండా చూడాలని, ఒకవేళ వాహనాలు మరమ్మత్తులకు గురి అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టడానికి నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో ప్రణాళిక బద్దంగా ఫాగింగ్ చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు.100 రోజుల కార్యక్రమా లు సక్రమంగా జరిగేలా వాహనాలు అన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో సిఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ మహేందర్ , డిఈ శివానంద్, ఏఈ లు సంతోష్ కుమార్ , ఫణి, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధులను అరికట్టడంలో వైద్య సిబ్బంది ముందు ఉండాలి

### డిఎంహెచ్ఓ రవి రాథోడ్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించిన డిఎంహెచ్ఓ





నెల్లికుదురు జూన్ 10 మేజర్ న్యూస్(సూర్య) సీజనల్ వ్యాధులను అరికట్టడంలో వైద్య సిబ్బంది ముందుండాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ రవి రాథోడ్ పర్యవేక్షించి సీజనల్ వ్యాధుల పట్లవైద్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ కాదు లేనటువంటి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా,ఒకవేళ ప్రవళి నా వాటి నివారణ చర్యలు ముందస్తుగా చేపట్టాలనిఅన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండాపరిచర్యలు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు.ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన పెంచాలనిసూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు ఆరోగ్య కేంద్రంలో త్రాగునిరు,ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలలో ఉన్న అపరిశుభ్రతను వైద్యుల అందుబాటు పైడిఎంహెచ్ఓ కి విన్నవించు కోగా వెంటనేప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినిఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకొనిరోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారిని శారద,వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అండగా ఉంటా

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### హనుమాన్ నగర్ కాలనీలో అర్చ్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా తాను అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 54వ డివిజన్ పోచమ్మకుంటలో హనుమాన్ నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన స్వాగత తోరణం (అర్చ్) ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు స్వచ్ఛందంగా కలసి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాలనీలో మౌలిక వసతుల సదుపాయాల కల్పన, రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి అంశాల్లో ప్రజా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు తమ అభిమానం చాటుతూ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు, యువత, మహిళాలు,కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఘనంగా డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలోసంబరాలు



నెల్లికుదురు జూన్ 10 మేజర్ న్యూస్(సూర్య): నిత్యం ప్రజల సమక్షంలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ,మామూలు కార్యకర్త నుండి దశల వారాగా ఎదుగుతూ డిసిసి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న గుగులోతుబాలాజీ నాయక్ జన్మదిన వేడుకలనుమంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసినఅనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల యూత్ ప్రెసిడెంట్ మద్ది రాజేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి,శాలువాలు కప్పి సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,మాజీ ఎ్కక జెల్ల వెంకటేష్, అఆ డైరెక్టర్ గుగులోత్ భాస్కర్ నాయక్,కఅఖఇ డైరెక్టర్ రావుల సతీష్,మౌనెందర్, ఇట్టే దేవేందర్ రెడ్డి,దాసరి ప్రకాష్, చెన్నబోయిన శ్రీనివాస్,మాదరి ప్రశాంత్ ,రాజు యాదవ్ ,సమరం, బానోతు రమేష్,లింగమూర్తి యాదవ్ సతీష్, శ్రీను, గుగులోత్ సురేష్,సాయి, నర్సయ్య, పాల్గొన్నారు.





# భూసేకరణ పూర్తయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్ హైవే, రైల్వే ప్రాజెక్టుల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్10, మేజర్ న్యూస్ సూర్య: భూసేకరణ పూర్తయిన వెంటనే రైతులకు పరిహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్ట్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్ట్, జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్ట్ ల భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపు, భూసేకరణ పురోగతి అంశాలపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవే అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్ హైవే, రైల్వే ప్రాజెక్ట్ లకు సంబంధించి కొనసాగుతున్న భూసేకరణ, పరిహారం చెల్లింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ను వేగవంతంగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆలస్యం చేయకుండా సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, నేషనల్ హైవే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు

## పండుగ వాతావరణంలో పాఠశాలలు పునర్ ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్10,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశా ఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్ష సమా వేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ అందించాలనీ, సూచించినందున,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతులు సబ్జెక్టు ల వారిగా నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛమైన ఆహారం అం దించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు పిల్లలకు తెలియపరచి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరి విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశిం చారు .పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఒక పండగ వాతావరణం లో పాఠశాలలు ప్రారంభించాలని పరిసరాలను పరిశుభ్రంగా సానిటేషన్ చేయాలన్నా రు. వేసవి సెలవులు ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు టీచర్లకు ఫిజికల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పిల్లలకు మంచి విద్య బోధనలు అందించేందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు.రాష్ట్రంలోనే జిల్లా విద్యాశాఖ మొదటి స్థానంలో నిలిచినందున అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాదిలలో అదేవిధంగా ముందస్తు ప్రణాళికలతో సాగాలని అన్నారు. ఈ సమీక్షలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయు లపై అనేక ముఖ్యమైన అంశాలపై స్పష్టమైన మార్గదర్శ కాలు జారీ చేశారు. బడి బాట ప్రగతిపై నివేదిక: రోజువారీ అడ్మిషన్ డేటా, పాఠశాలవారీగా విద్యార్థుల నమోదు ఆదేశించారు. ఆంగ న్వాడీ నుండి విద్యార్థుల నమోదు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆంగన్వాడీల నుండి విద్యార్థులందరినీ మన ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని ఆదేశించారు. జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు మండలాల్లోని జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల వివరాలు, ఇప్పటికే ప్రారంభించినవి, త్వరలో ప్రారంభించబోయేవి గురించి ఏ రకమైన ప్రణాళికల ద్వారా



ఆ పాఠశాలలను పున ప్రారంభించాలని కోరారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ వివరాలు: పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటర్ కాలేజీలలో అడ్మిషన్ వివరాలు, ఇంకా నమోదు కాని విద్యార్థుల వివరాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ వారికి అందజేసి అందరు విద్యార్థులు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధం గా ప్రోత్సహించాలని ఆదేశించారు.గ్రాండ్ పేటీఎం పాఠశాల పరిశుభ్రత: జూన్ 12న నిర్వహించబోయే గ్రాండ్ పేటీఎం యొక్క యాక్షన్ ప్లాన్, పాఠశాలలు శానిటేషన్ వాటర్ ఫెసిలిటీ సివిల్ వరక్స్ ఎలక్ట్రిఫికేషన్ అన్ని తరగతుల పరిశుభ్రం చేయాలన్నారు, విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యత గల విద్యాప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా పాఠశాలలన్నిటిని మన వసతులను సౌకర్యాలను తల్లిదండ్రులకు చూపించాలని అవగాహన కల్పించారని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు.



# పాకాల ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి పాకాల

## సరస్సు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పగోడాలను





పరిశీలించారు. అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్శిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



కమలాపూర్ జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని మాదన్నపేట, శనిగరం గ్రామాల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ ఎంఎస్పి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని ఎలాంటి పదవులకు లొంగకుండా జాతి అభ్యున్నతే ధ్యేయంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నిర్విరామంగా ఉద్యమించారని కొనియాడారు. మందకృష్ణ మాదిగ పార్టీలకు తలొగ్గకుండా అనేక సమస్యల పై ఎనలేని పోరాటాలు నిర్వహించారన్నారు. ఎన్నో పదవులు తన ముందుకు వచ్చిన తునప్రాయంగా త్రోసిపుచ్చి మాదిగ జాతికి అందాల్సిన ఫలాల పై ఒకే ఎజెండాతో ముందుకు వెళ్ళిన తీరుకు గాను కేంద్రం ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ జాతిని ఏకతాటిపైకి తీసుకురావడం కోసం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. జులై 7 న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దెల నిర్మాణం ఏర్పాటు చేసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం శనిగరం, మాదన్నపేట గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శనిగరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా చెరిపెల్లి మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చెరిపెల్లి ప్రవీణ్, మాదన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా పాముకుంట్ల రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి సునీల్ మాదిగ ఆయా గ్రామాల కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.




## దళిత సేవారత్న అవార్డు అందుకున్న రేవెల్లి నాగరాజు



కాళేశ్వరం జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళిత సేవారత్న అవార్డులను అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన ఈ కార్యక్రమం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామానికి చెందిన రేవెల్లి నాగరాజు దళిత సేవారత్న అవార్డు ను అందున్నారు

## కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో



కమలాపూర్ జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించన అనంతరం పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకునేలా అవగాహన కల్పించడం కోసం ఆశా కార్యకర్తలను సన్నద్ధం చేయాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రి వద్దు ప్రభుత్వ ఆసుపత్రికి ముద్దు అంటూ ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. కమలాపూర్ 30 పడకల ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించేలా మెడికల్ ఆఫీసర్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్సిడి డాక్టర్ సయ్యద్ ఇఫ్తార్ అహ్మద్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్, ఆర్ ఎం ఓ వరుణ్ కుమార్,పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్, పల్లె డాక్టర్లు అరుణ్, మానస, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, హెల్త్ సూపర్వైజర్ అమృత, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, స్టాఫ్ నర్స్ సరిత, సంపూర్ణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వృద్ధులకు పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులువరిపల్లి వెంకన్న



నెల్లికుదురు జూన్ 10 మేజర్ న్యూస్(సూర్య) నిన్ను లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,నూతన పెన్షన్లు ఇవ్వాలనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరిపల్లి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంమండలంలోనిమునిగలవీడు గ్రామంలో నీలం శ్యామల అధ్యక్షతనభారత కమ్యూనిస్టు పార్టీగ్రామ శాఖ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న హాజరై మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకువికలాంగులకుకొత్త పెన్షన్ వృద్ధులకు 4000, వికలాంగులకు 6000 పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని ప్రకటిం చి, ఇప్పటివరకు ఇవ్వలేదని ఇప్పటికైనా వెంటనే అమలు చేయా లని అన్నారు.ఈసమావేశానంతరం సిపిఐగ్రామ శాఖ కార్యద ర్శిగా ఎస్కే రఫీ,సహాయ కార్యదర్శిగా ఉప్పరపోయిన లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి బైసా స్వామి,సహాయ కార్యదర్శి తోటి వెంకటరెడ్డి,చిర్ర వెంకటేశ్వర్లు, దస్తగిరి, జనార్ధన చారి,నీలం సత్తయ్య,వెంకటయ్య, మల్లేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



### అధికృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే

## విత్తనాలు కొనుగోలు చేయాలి

### రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలి

### నడి కూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్

పరకాల, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: అధికృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని నడి కూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ అన్నారు. మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని ఎరువులు,పురుగుమందులు, విత్తనాల షాపులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు, ఎరువులు, విత్తనాలు,పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని తెలిపారు. రైతులకు తప్పని సరిగా బిల్లులను ఇవ్వాలని లేని యెడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కూడా పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాల కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ.లు 901 గా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు బిల్ తప్పని సరిగా తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. పంటకాలం పూర్తయ్యేంతవరకు బిల్లును భద్రంగా ఉంచుకోవాలని బిల్లులో కంపెనీ పేరు,విత్తన రకం, బ్యాచ్ నెంబర్, ధర, డీలర్ సంతకము ఉండేటట్లు చూసుకోవాలన్నారు. విత్తనాల ప్యాకెట్ పై తయారీ తేదీ, గడువు తేదీ,జిఈఏసి నంబర్ ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. విత్తనాలను లూస్ గా కొనకూడదని ,సీల్ ప్యాకెట్లలో మాత్రమే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రైతులు 70 నుంచి 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణ ,ప్రదీప్ లు పాల్గొన్నారు.

# పాఠశాలలో శానిటేషన్ చేసి పునర్ ప్రారంభంకు సిద్ధంగా ఉంచాలి

### హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,మేజర్ న్యూస్ (సూర్య): హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండల స్థాయి ప్రత్యేక అధికారులకు ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రీషలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు ఆదేశాలు జారీ చేశామని, అందులో భాగంగానే రానున్న రెండు మూడు



రోజుల్లో పాఠశాలలు పునర్ ప్రారంభం నేపథ్యంలో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, వసతి గృహాలు లలో ప్రత్యేక సానిటేషన్ నిర్వహించాలని అందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పై అంశాలను పరిశీలించి తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పిల్లలకు అందించే విద్యలో అత్యున్నత ప్రమాణాలతో విద్య బోధనలు అందించాలని, అందుకు పరిసర ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వాతావరణం లో మార్పులు వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాలు ,పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించి ముందస్తు వైద్య శిబిరాలను నిర్వహించాలని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వారికి అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు గర్భిణీలకు,



బాలింతలకు అందిస్తున్న బలవర్ధకమైన న్యూట్రిషన్ ఫుడ్ పక్కాగా అమలు చేయాలని నూతనంగా తెలిపిన సూచనల ప్రకారం మెనూ పాటించాలన్నారు. జిల్లాలోనీ 18మండలాల్లో లలో ప్రత్యేక అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ప్రకారం విద్యాసంస్థలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, తదితర ప్రదేశాలలో జరుగుతున్న శానిటేషన్లను పరిశీలించి, సిద్ధపరుస్తున్నారన్నారు.మండలాల్లో ప్రత్యేక అధికారులు పర్యటించారు.



# ఎంఆర్‌పిఎస్ యువకులతో సమావేశం



వెంకటాపురం నూగూరు జూన్ 10 సూర్య మేజర్ న్యూస్ : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలం అధ్యక్షులు తోకల శివ మాదిగ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని వెంకటాపురం మండల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా ఇన్చార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ తడుగుల విజయ మాదిగ హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07 న ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ఆరోజు జరుగు జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ, వెంకటాపురం మండలం అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ, వెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ, వ్యాసం వెంకటేశ్వర్లు మాదిగ, తోకల రమేష్ మాదిగ,చేన్నం సందీప్, మాదిగ, లంక విష్ణు మాదిగ, తోకల నవీన్ మాదిగ గుగ్గిల కళ్యాణ్ మాదిగ, కోకిల నాగార్జున మాదిగ తోకల కృష్ణ మాదిగ మంతెన తరుణ్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అల్లం బాలకిషోర్ అండ

### అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమవడంతో రూ.10వేల ఆర్థికసాయం



గీసుగొండ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన దౌడు కుమార్ ఇల్లు అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యింది.వారి కుటుంబ పరిస్థితి చూసి చలించిన ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10వేల ఆర్థికసాహయాన్ని పంపగ జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్,అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు,మాజీ సర్పంచ్ కోల కుమార స్వామి,పొగాకు భిక్షపతి,దౌడు సునీల్ , మారుపాక శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల సుధాకర్ రెడ్డి,పాకనాటి సారయ్య, వెంగళ రాజు,కోట ఐలయ్య,ప్రభాకర్, దౌడు రాజు ,దౌడు రాజేష్ ,ఎండి షరీఫ్, పాల్గొన్నారు

# అసాంఘిక శక్తులకు సహకరించొద్దు

### గొత్తి కోయలతో అవగాహన సమావేశం

### పసర సిఐ రవీందర్



తాడ్వాయి జూన్ 10మేజర్ న్యూస్ సూర్య : ఎలాంటి అసాంఘిక శక్తులకు సహకరించవద్దని పసర సిఐ రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోస్థానిక గొత్తి కోయలతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 21 గొత్తి కోయ గుంపులతో సమావేశం నిర్వహించి గుడాలలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని ఎలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 91 మందికి జరిమానా 59 వేల రూపాయలు పెనాల్టీ వేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సివిల్స్, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం రోజున కరెంట్ సరఫరాలో అంతరాయం



కన్నాయిగూడెం, జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య ): బుధవారం రోజు కన్నాయిగూడెం సబ్ స్టేషన్ లో బ్రేకర్ మరమ్మతుల కారణంగా కన్నాయిగూడెం సబ్ స్టేషన్ నుండి వెళ్ళే అన్ని గ్రామాలకు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు సహకరించగలరని ఏఈ స్వామి మంగళవారం రోజున ఒక పత్రికా ప్రకటన్లో తెలిపారు.

# దేశినేని హన్మంతరవు లేని లోటు పుడ్చలేనిది

**వారితో, వారి కుటుంబ సభ్యులతో 35ఏళ్ల అనుబంధం ఉంది**

**నా రాజకీయ ప్రస్థానంలో ప్రతీ సందర్భంలో ఉన్నారు**

**వ్యక్తిగతంగా నాకు తీరని లోటు**

**హన్మంతరవు లాంటి గొప్ప మిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరం**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



కాజీపేట, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: హన్మంతరవు లాంటి గొప్ప మిత్రుడు నాకు దొరకడం నా అదృష్టంగా భావిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాంపూర్ గ్రామ వాస్తవ్యులు దేశినేని హన్మంతరవు దశదిన కర్మ సందర్భంగా రాంపూర్ లోని వినాయక కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్. నాగరాజు , మేయర్ గుండు సుధారాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశినేని హన్మంతరవు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనకు సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నా 35ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రతీ సందర్భంలో నా వెంట ఉంటూ నన్ను ప్రోత్సహించారాని తెలిపారు. హన్మంతరవు కేవలం స్నేహితుడు మాత్రమే కాదని కుటుంబ సభ్యుడని అన్నారు. హన్మంతరావుతో, వారి కుటుంబ సభ్యులతో విడదీయ లేని అనుబంధాలు ఏర్పడ్డాయని అన్నారు. దేశినేని సోదరులు ఇప్పటికీ ఉమ్మడి కుటుంబంగా కలిసి ఉండడం గొప్ప విషయమని, అన్నదమ్ముల అనుబంధానికి నిదర్శనమని తెలిపారు. హన్మంతరవు అందరితో కలిసి, అందరిని కలుపుకుపోయే మృదు స్వభావి అని తెలిపారు. హన్మంతరవు లాంటి గొప్పమిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. హన్మంతరవు లేని లోటు ఎవరూ పుడ్చలేనిదని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ, సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. హన్మంతరవు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, హన్మంతరవు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో టిజీ క్యాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేశినేని హన్మంతరవు కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులందరికీ రాయితిపై విత్తనాలు సరఫరా చేయాలి

**తెలంగాణా రైతుసంఘం జిల్లా అద్యక్షులు చిట్టెం ఆదినారాయణ**



ములుగు జూన్ 10,మేజర్ న్యూస్ (సూర్య): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో రైతుసంఘం మండల జనరలుబాడీ బాడీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథి గా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ రైతులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ పై పత్తి, వరి,మిర్చి,అపరాలు విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు నష్టపోయిన రైతులందర్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులందరికీ సకాలం లో రైతు రుణాలు మంజూరు



చెయ్యాలని డిమాండ్ చేశారు అంతే కాకుండా మా మండలం లో ఉన్న ఎరువులు పురుగు మందుల షాపుల లో నకిలీ విత్తనాలు అమ్మకుండా వ్యవసాయ రెవెన్యూ అధికారులు తనిఖీలు చేసి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు , అనంతరం నూతన మండల కమిటీ నీ ఎన్నుకోవటం జరిగింది.అధ్యక్షులు గా తోట నాగేశ్వరావు, కార్యదర్శిగా కంటెం సత్యం, ఉఫాద్యాక్షులు గా అంతటి కుమార్, సహాయకార్యదర్శిగా బొగట విజయకుమార్ ,కోశాధికారి గా జొన్నల నాగేశ్వరావు, మండల కమిటి సభ్యులుగా గొంది రమణయ్య, రాములు,ఆనంద్,ముత్తేష్,రంగయ్య,సున్నం నర్సింహా రావు ,సురేందర్,గోపి తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ రాకను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



టేకుమట్ల జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల శంకుస్థాపనలకు నేడు ( బుధవారం) భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రాకను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకుషాపూర్, టేకుమట్ల, రామకృష్ణాపూర్( టి ) ఆసిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, రామకృష్ణాపూర్ (వి ) వెంకట్రావుపల్లి (బి ) ఏం పేడు, వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి ఆరేపల్లి, దుబ్యా ల, రాఘవ రెడ్డి పేట గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనలు, పలు అభివృద్ధి కార్యకలాపాల శంకుస్థాపనలు చేయుటకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాలు చేస్తారని, మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.

# బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి**

**పరకాల బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్**



పరకాల, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించు కోవాలని పరకాల బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల రెండు వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని తెలిపారు. వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని చెప్పారు. వెంటనే చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజీ ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు.

## కేజీబీవీ కాలేజీలో ఖాళీ పోస్టుల భర్తీకి ఆహ్వానం



కన్నాయిగూడెం, జూన్10(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం కేజీబీవీ పాఠశాలను ఇటీవల అప్గ్రేడ్ లో భాగంగా ఇంటర్ వరకు పొడిగించడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్ అశ్విని మంగళవారం రోజున పత్రికా ప్రకటన రూపంలో తెలిపారు. అనంతరం అశ్విని మాట్లాడుతూ ఇందులో భాగంగా ఎంపీసీ, బైపీసీ గృపులకు సంబంధిత పోస్టులకు తాత్కాలిక పద్దతిలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులు తెలుగు సబ్జెక్టు 1,ఇంగ్లీష్ 1,మాథ్స్ 1,ఫిజిక్స్ 1,కెమిస్ట్రీ 1,బాటనీ1,జువాలజీ 1 మొత్తం 7పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇట్టి పోస్టులకి బీఈడీ మరియు పీజీ చేసిన వాళ్ళు అర్హులని తెలిపారు. నూతనంగా మంజూరు అయిన కళాశాలలో ఎంపీసీ 40సీట్లు, బైపీసీ 40సీట్లు అందుబాటులో ఉన్నాయని సంబంధిత ధృవీకరణ పత్రాలను తీసుకొని రావాలని అలాగే ఏదయినా సందేహాలకు 9121606721 నంబర్లను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సంప్రదించాలని జూన్ 20వరకు మాత్రమే అడ్మిషన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.



# కాళేశ్వరం విషయంలో కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తాడు



బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, జూన్10,మేజర్ న్యూస్ (సూర్య):కాళేశ్వరం విషయంలో కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యుడి లాంటివాడు ఆయన పైన ఉమ్మివేయాలని చూస్తే తిరిగి వాళ్లపైనే పడుతుందన్నారు. కడియం శ్రీహరి అంటే కమిట్మెంట్ కమిట్మెంట్ అంటే ఏ పనికైనా కమిషన్ కమిట్ అయితేనే ఆ పని జరుగుతుందన్నారు.ఆఖరికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా వాళ్ళ అనుచరులు కమిషన్ కు కమిట్ అయిన తర్వాతే ఇండ్లు ఇస్తున్నారని ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవకతవకలు జరిగాయని తనతో పాటు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని స్వయానా కాంగ్రెస్ పార్టీ వారే గాంధీభవన్లో,పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కడియం శ్రీహరి నీ తాటాకు చప్పుళ్ళకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎన్నటికీ భయపడరన్నారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి మొదటి విడతగా 1,50,000 వారి అకౌంట్లో వేస్తే వారు బేస్మెంట్ వరకు ఇల్లు కట్టుకుంటారు మీకు ప్రజలు ఇల్లు కట్టుకోవాలని చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి అకౌంట్లో ముందుగా డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు.ఈ సమావేశంలో సీనియర్ జిల్లా నాయకుడు చింతకుంట్ల జగన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మండలాధ్యక్షుడు మచ్చర్ల గణేష్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,నాయకులు కుంభం కుమారస్వామి,గుర్రం శంకర్,చిట్టిబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్, మండలాధ్యక్షుడు గుండె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి,జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె సత్యపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోనీ పెరికెడ్,కొత్తూరు గ్రామాలలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై అందరూ అవగాహన కలిగి వుండాలని అన్నారు. భూమి సమస్య లు ఉన్న వారు భూ భారతి లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీవాసరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్,ఆర్ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యా రాణి, సర్వేయర్ వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,మురళి, స్వప్న,ఎల్లయ్య, నర్సయ్య, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాజేందర్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు




రాయపర్తి,జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య):రాయపర్తి మండల సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ముద్రబోయిన సుధాకర్,ఎండీ అక్బర్, పెండ్లి సుధాకర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఉబ్బని కిషోర్, ఉబ్బని మధు,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి...
### ఈనెల 13న సన్నాహక సమావేశం..
### ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల సీనియర్ నాయకులు,విద్యార్థులు హాజరు కావాలని పిలుపు..



కేసముద్రం, జూన్ 10:కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వి. హెచ్.పి. ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ హాజరై మాట్లాడుతూ.. ఈనెల 13వ తారీకున కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో జరుగు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మహబూబాద్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ హాజరవుతున్నారని,మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సీనియర్ నాయకులు,ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం,ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల నిర్మాణం లో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని,అన్ని గ్రామాల్లో ఉండబడిన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీలు ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమం చేసి సాధించుకున్న చరిత్ర ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులకు,ఎమ్మార్పీఎస్ నాయకులకు ఉన్నదని, వాటి ఫలాలను అనుభవించాలంటే ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎమ్మార్పీఎస్ ను బలంగా నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉన్నందున,మాదిగలు, ఉద్యోగులు, విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొమ్ము రవీందర్, సామనపల్లి యాకయ్య ,మారపాక వెంకన్న ,మాంకాల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### మందిర వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి
### - పాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి డేవిడ్
### -జూన్25,బేతేలు ప్రార్థన మందిరం,పెద్ద ముప్పారం
### - వాక్యోపదేశకులు బ్రదర్ విజయ్ కుమార్




దంతాలపల్లి మే10(సూర్య న్యూస్): మండలం పెద్ద ముప్పారం గ్రామంలోని పాస్టర్ జి దానియల్ ఆధ్వర్యంలో,బేతేలు ప్రార్థన మందిరం వార్షికోత్సవం జూన్ 25 26 తేదీల్లో జరగనున్నట్లు పాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు దంతాలపల్లి లో గోడపత్రికలు ఇన్విటేషన్ కార్డులను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపుల రక్షణార్థమై యేసు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని అన్నారు శాంతిః అహింసా మార్గంతో ప్రజలందరూ ప్రశాంతంగా బ్రతికే విధంగా రక్షణ మార్గాన్ని చూపాడని తెలియజేశారు ప్రపంచ శాంతితో ఉండాలని కోరుకున్నాడని తెలియజేశారు అందుకు పెద్ద ముప్పారం లో జరిగే ఈ వార్షిక మహోత్సవానికి విశ్వాసుల అధికంగా పాల్గొని శాంతి మార్గంలో నడుచుకొని పరలోక రాజ్యానికి వారసులగుట కు ఏసుక్రీస్తు బోధను విని మారుమసి పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు సైమన్ చార్లెస్,ధనీ యెలు,దేవ కుమార్, లాజర్,ఏసన్న, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం స్టేషన్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బడిబాట...





### కరపత్రాలతో ఇంటింటి ప్రచారం...
### కళాకారులచే బడిబాట పాటలు పాడించి ప్రజలకు అవగాహన...

కేసముద్రం, జూన్ 10: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా మంగళవారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం కేసముద్రం మున్సిపాలిటీలో గల ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బడిలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను కరపత్రాలు,వాల్ పోస్టర్లు, ఆటోలో పాటల ద్వారా వివరించారు. దీనిలో భాగంగా ప్రధాన కూడళ్లలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం చే బడిబాటకు సంబంధించిన పాటలు పాడించి ప్రజలు,పిల్లల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం పై అవగాహన కలిగించారు. ప్రభుత్వ బడిలో అందించే సౌకర్యాలు కంప్యూటర్ విద్య, డిజిటల్ బోధన టిఎల్ఎం,ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనము, ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, అల్పాహారం, రాగిజావ, ఉచిత బుక్స్ నోట్ పుస్తకాలు వంటి విషయాలను వివరించారు. అలాగే కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల మండలంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఏకైక పాఠశాల కావున ఈ పథకం కింద ప్రతి సంవత్సరము ఒక ఫీల్డ్ విజిట్ ఒకటి విజ్ఞాన విహారయాత్ర ట్విన్నింగ్ స్కూల్ తోపాటు ఇతర చాలా సౌకర్యాలు అందిస్తున్నట్టు వారు వివరించారు. 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి వార్షిక ఫలితాలలో కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి మంచి ఫలితాలు పొందడం జరిగిందని, కావున ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అనుభవజ్ఞుల ఉపాధ్యాయులచే బోధిస్తున్నామని వారు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, నరసింహారెడ్డి, కృష్ణవేణి, మధు, మదన్మోహన్ శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, సురేష్ ,విజయ్, బొల్లెద్దు చందర్ ,లక్ష్మి కుమారి, భద్ర సింగ్, శ్రీవిద్య ,నాగయ్య, పిడి కొమ్ము రాజేందర్ ,జ్యోతి, సత్యనారాయణ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట - చిన్నారుల జీవితానికి పూలబాట





### పౌష్టికాహారం ఆటపాటలతో బోధన
### అంగన్వాడి బడిబాట ర్యాలీ నిర్వహించిన గండిపల్లి రామతార

దేవరప్పుల జూన్ 10 మేజర్ నుస్ (సూర్య):అంగన్వాడి బడిబాట కార్యక్రమం చిన్నారుల జీవితానికి పూలబాట అవుతుందని అంగన్వాడీ టీచర్ గండిపల్లి రామతార తెలిపారు. మంగళవారం దేవరుప్పుల మండల పరిధిలోని ధర్మాపురం తండా గ్రామంలో రామతార ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో రెండున్నర సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడిఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు మానసిక శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం ఆట పాటలతో కూడిన విద్య, సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు గుడ్డు ఒకపూట సంపూర్ణ ఆహారం తమ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి బడిబాట కార్యక్రమం ద్వారా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు అంగన్వాడీ సహాయకురాలు గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ ఆధ్వర్యంలో బడిబాట..



కేసముద్రం, జూన్ 10: ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం లక్ష్మీ నగర్ ,ఎర్రగడ్డ, కిష్టాపురంలో ప్రచారం నిర్వహించి పలువురు పిల్లలను బడిలో చేర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం దేవ్ సింగ్, ఉపాధ్యాయులు మేరీ, అనిత ,వెన్నెల, అంగన్ వాడీ టీచర్ లలిత, ఎంఆర్పీ మెసెంజర్ బానోత్ బిక్షపతి పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్.హుస్సేన్ నాయక్ చొరవతో కొత్తగూడ మండలానికి మంజూరు అయిన కెనరా బ్యాంక్.

## ఫలించిన బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ కృషి.



కొత్తగూడ జూన్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం లో ఇప్పటి వరకు ఓకే ఓక ఇండియన్ బ్యాంక్ ఉండటం తో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని గతంలో కొత్తగూడ మండల ప్రజల కోరిక మేరకు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ ఆధ్వర్యంలో లోని బీజేపీ నాయకుల బృదం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్.హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం ఇచ్చి విన్నవించగా వెంటనే స్పందించిన హుస్సేన్ నాయక్ ఇచ్చిన మాటకు కట్టుబడి కొత్తగూడ మండల ప్రజల సౌకర్యం కోసం కెనరా బ్యాంక్ ఉన్నత అధికారులతో చర్చించి మండలానికి బ్యాంక్ మంజూరు చేసినందుకు కొత్తగూడ, గంగారం, గూడూరు మండల ప్రజల పక్షాన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన...



మహబూబాబాద్ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)సాక్షి టీవీ యాంకర్,సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ కు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి జర్నలిస్ట్ లు నిరసన తెలిపి,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పట్ల కక్షపూరిత వైఖరి సరైనది కాదని,సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు పెట్టడం హేయమైనా చర్య గా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వరుస విజయాలతో దూసుకెళ్తున్న మహబూబాబాద్ క్రికెట్ జట్టు





## వరంగల్ జట్టుపై మహబూబాబాద్ జిల్లా క్రికెట్ జట్టు ఘనవిజయం

## 50 రన్స్ అర్థ సెంచరీ తో రాణించిన మహబూబాబాద్ క్రికెట్ జట్టు సభ్యుడు దయానంద్

## 3 వికెట్లు తీసిన తరుణ్2 వికెట్లతో రాణించిన జస్వంత్

## 40 రన్స్ చేసి 3 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎంపికైన శ్రీకాంత్

## వరుస మ్యాచ్ లు గెలుస్తు హ్యాట్రిక్ విజయం సాధించిన మహబూబాబాద్ క్రికెట్ జట్టును అభినందించిన మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి



మహబూబాబాద్ టౌన్ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ వరంగల్ మహబూబాబాద్ జనగాం భూపాలపల్లి ములుగు అండర్ 19 ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లో మంగళవారం వరంగల్ జట్టుపై మహబూబాబాద్ జట్టు హెూరాహెూరీ జరిగిన పోరులో గెలుపొందడం జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన మహబూబాబాద్ క్రికెట్ జట్టు 206 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన వరంగల్ జట్టు 199 పరుగులకే ఆల్ అవుట్ అవ్వడం జరిగింది . దీనితో 7 పరుగుల తేడాతో మహబూబాబాద్ క్రికెట్ జట్టు గెలుపొందడం జరిగింది. హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్లో మహబూబాబాద్ క్రికెట్ జట్టు మొన్న జనగాం నిన్న హన్మకొండ నేడు వరంగల్ జట్లపై వరుస విజయాలు సాధించి హ్యాట్రిక్ నమోదు చేయడం జరిగింది మంగళవారం జరిగిన మ్యాచ్లో దయానంద్ 50 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నాడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన శ్రీకాంత్, 40 పరుగులు మరియు మూడు వికెట్లు తీయడం జరిగింది బౌలింగ్ లో తరుణ్ 3 వికెట్లు జస్వంత్ రెండు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు ఈ సందర్భంగా వరుస విజయాలు సాధించి దూసుకుపోతున్న మహబూబాబాద్ క్రికెట్ జట్టును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా వరుస విజయాలు సాధిస్తున్న మహబూబాబాద్ క్రికెట్ జట్టును మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి అభినందించారు, భవిష్యత్తులో ఘనవిజయాలు సాధించి రంజీ ఐపీఎల్ ఇండియా టీం లకు మహబూబాద్ క్రికెట్ క్రీడాకారులు ఆడాలని కొనియాడారు, మహబూబాబాద్ క్రికెట్ జట్టు క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతున్నారని వారిని తీర్చిదిద్దడానికి సమ్మర్ క్యాంప్ మరియు అనేక టోర్నమెంట్లు ఏర్పాటు చేసి వారి యొక్క ప్రతిభను వెలికి తీసి వారిని ముందుకు తీసుకపోతున్నామని భవిష్యత్తులో ఇంకా రాణించాలని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్, ఐలి సంతోష్ జట్టు విజయం పై ఆనందం వ్యక్తం చేశారు.

# జాతీయ ఎస్టి కమిషన్ జాటోత్.హుస్సేన్ నాయక్.ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ కొత్తగూడ మండల నాయకులు.



కొత్తగూడ జూన్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలానికీ కెనరా బ్యాంక్ మంజూరుకీ కృషి చేసిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్.హుస్సేన్ నాయక్ ను బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ కొత్తగూడ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఏజెన్సీ మండలం అయినా కొత్తగూడ లో కెనరా బ్యాంక్ మంజూరు చేయించినందుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో ఒకటే బ్యాంక్ ఉండటం వల్ల బ్యాంక్ సౌకర్యం సకాలంలో అందకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారని ఈ విషయం పై గతంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్.హుస్సేన్ నాయక్ కు మండల ప్రక్షాన బీజేపీ పార్టీ నాయకులు విన్నవించగా సానుకూలంగా స్పందించిన హుస్సేన్ నాయక్ బ్యాంక్ ఉన్నత అధికారులతో మాట్లాడి కొత్తగూడ మండల ప్రజల చిరకాల కోరిక బ్యాంక్ ను మంజూరు చేయించినందుకు కొత్తగూడ మండల ప్రజల పక్షాన, భారతీయ జనతా పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని నవీన్ నాయక్ అన్నారు .

ఈ కార్యక్రమం లో గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి. వెంకన్న,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్.రాంబాబు నాయక్,బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి, ప్రధాన కార్యదర్శి వజ్జ. రవి, మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీను, సీనియర్ నాయకులు సిరబోయిన., యాకయ్య, దండు ప్రవీణ్,పెనుక రామయ్య, బోడ. సుమన్,బాధవత్ లక్ష్మణ్,చిలుకల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య


## సైనిక్ గ్రూప్ జిల్లాఇన్చార్జిగా ప్రణీత్ గౌడ్ నియామకం



బాలగాని ప్రణీత్ గౌడ్ తేజావత్ వీరన్న

నెల్లికుదురుజూన్ 10 మేజర్ న్యూస్(సూర్య) గత కొద్ది సంవత్సరాలుగా సేవలందిస్తున్న సైనిక్ గ్రూప్ నుండిఇప్పటివరకు 175 మందికిపైగాభారత సైన్యంలో ఉద్యోగాలు సాధించడంజరిగింది.మన జిల్లాలోభారత సైన్యంలో చేరాలని ఉత్సాహం యువతకుదిశ,నిర్దేశం చేసే దిశగాప్రోత్సాహం అందివ్వడానికిజిల్లా ఇన్చార్జ్ లో నియమించడం జరిగింది.మంగళవారం మండలంలోనివావిలాల గ్రామానికి చెందిన బాలగానిగౌడ్ ని మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జిగానియమించడం జరిగింది.తెలుగు రాష్ట్రాలలో మధ్యతరగతి కుటుంబానికి చెందినఅభ్యర్థులుచదువుకోవడానికి పిడిఎఫ్,బుక్స్,షూస్ డొనేట్ చేస్తూసెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్ స్టేట్ పోలీస్ జాబ్స్ ప్రిపేర్ అయ్యేవారుఎవరైనా ఉంటే జిల్లా ఇన్చార్జిలను 9014510306,6302574028 వాట్సాప్ నెంబర్లలో సంప్రదించాలని సైనిక్ గ్రూప్ ఫౌండర్స్ లోకేష్,ప్రసాద్,శివకుమార్అన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకుడు



పెద్దవంగర, జూన్ 10, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మంగళవారం మహబూబాబాద్ జిల్లా అదనపు (రెవిన్యూ)కలెక్టర్ వీర బ్రహ్మచారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, మండలంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ చట్టంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, చిన్న, సన్నకారు రైతులు కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని, పంచరాయి, పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రతి పేదవాడు భూమిని పట్టా చేసుకోవడం కోసం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఆకుల వెంకన్న ఉన్నారు.

# నరేంద్ర మోడీ సారధ్యంలోనే దేశ అభివృద్ధి.



బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార,ప్రతినిధి గుగులోత్. స్వరూప.

కొత్తగూడ జూన్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)దేశ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్. స్వరూప అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి అధ్యక్షతన కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన గుగులోత్. స్వరూప మాట్లాడుతు నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పాలనలో అవినీతి లేకుండా,శాంతి భద్రతకు భంగం కలగకుండా సుపరిపాలన అందిస్తున్నారని, ఉగ్రవాదాన్ని అణచి వేస్తూ, దేశ అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. రాష్టం లో ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని. ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్టం లో బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ. రవి, మండల ఉపాధ్యక్షులు కొట్టె శ్రీను, బుర్కా సారంగపాణి,మండల కోశాధికారి తుపాకుల పరుశురాం, సీనియర్ నాయకులు గుగులోత్ స్వామి నాయక్, బానోత్ హరిలాల్ నాయక్, దండు ప్రవీణ్, గంగాపురం బిక్షపతి,సిరబోయిన యాకయ్య,పెనుక రామయ్య, ఇద్దం నర్సయ్య,బాధవత్ లక్ష్మణ్,రామయ్య,బోడ. సుమన్ నాయక్,బాధవత్ అనిల్,మామిడియాకయ్య,కుమార్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేదలకు అన్యాయం



ఎంపీడీవో ఆఫీస్ ముందు నిరసన

## గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి మారేపల్లి క్రాంతికుమార్

శాయంపేట, జూన్ 10, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన పేద ప్రజలకు అన్యాయం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఎంపిక చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారేపల్లి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఎంపిక ఇండ్ల ప్రక్రియను గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఎంపిక చేయకుండా, అధికారులు, నాయకులు కలిసి వారికి ఇష్టం వచ్చిన రీతిలో చాటుమాటుగా ఎంపికను ఎందుకు చేపట్టారని స్థానిక ఎంపీడీవో ఫణీంద్రను ప్రశ్నించారు. బహుజన సంక్షేమ సంఘ నాయకుల ప్రశ్నలకు ఎంపీడీవో ఫణింద్ర ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక ప్రక్రియతో తనకేమి సంబంధం లేదని అది ప్రభుత్వ నిర్ణయమని, మీరు ఏదైనా అడగాలని అనుకుంటే ప్రభుత్వాన్ని అడగండి అని సమాధానం ఇచ్చారని, ఎంపీడీవో సమాధానం చాలా విడ్డూరంగా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిగా విధుల పట్ల, ప్రజా సమస్యల పట్ల ఎంత నిజాయితీగా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులే పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ప్రజలు ఆశగా ఉన్నారని కానీ ప్రజల ఆశలకు భిన్నంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఎలా జరిగిందని అధికారులను నిలదీయగా కమిటీ వాళ్లు ఎంపిక చేసిన వారికి కేటాయించామని, కమిటీ వాళ్ళని అడిగితే అధికారులపై ఒకరిపై ఒకరు సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తూ పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా పాలనకు వ్యతిరేకంగా గ్రామసభల ద్వారా ఎంపిక చేయకుండా ఎంపిక చేపట్టిన దాన్ని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించడం జరిగిందని అన్నారు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా ఇంతకుముందు ఎంపిక చేసిన ఎంపికలు గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని ప్రజల ఆమోదం చేత అధికారులు ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేద ప్రజలకు అన్యాయం జరిగితే పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసుల జోక్యంతో శాంతింప చేసి ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణీంద్ర ఇట్టి విషయాన్ని పై అధికరణ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, మారేపల్లి విజయ్, సుధాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో ఘనంగా జాజుల శీనన్న జన్మదిన వేడుకలు

## బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్

హసన్‌పర్తి, జూన్ 10, మేజర్ న్యూస్ (సూర్య).నిరంతరం బీసీల హక్కుల సాధనకై పోరాడే ఉద్యమ సూర్యుడు, ఓట్లు మావే సీట్లు మావే ఢిల్లీ పీఠం మనదే అంటూ ఎప్పటికప్పుడు బహుజనులను రాజకీయంగా చైతన్య పరుస్తూ గత 3 దశాబ్దాలుగా బీసీ ఉద్యమాన్ని తన భుజాన వేసుకొని ముందుకు నడుస్తున్న మహనీయుడు, మరో జ్యోతిభా పూలే... జాజుల శ్రీనివాస్ గౌడ్ అని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం జాజుల శ్రీనన్న జన్మదిన వేడుకలను హన్మకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ కేక్ కట్ చేసి, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నో దశాబ్దాల బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళుతూ అగ్రవర్ణాల పార్టీల గుండెల్లో గుబులు పుట్టిస్తూ, బీసీ ఉద్యమాన్ని ఆకాశానికెత్తిన గొప్ప మహానీయుడు జాజుల శ్రీనన్న అని కొనియాడారు. ఆయన చేసిన ఉద్యమాల ఫలితంగానే



అసెంబ్లీ ఎన్నికల ముందు జోడో యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీల వాటా ఎంతో తేల్చి, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారన్నారు.ఈ క్రమంలో జాజుల శ్రీనన్న బీసీ ప్రజానీకాన్ని సంఘటితం చేసి బీసీలకు న్యాయం చేసే పార్టీలకే ఓటు వేయాలని పిలుపునివ్వడంతో బీసీలంతా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపి..కాంగ్రెస్ కు ఓటు వేయడంతో.. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చట్టాన్ని చేసి కేంద్రానికి పంపిందని,ఆ రిజర్వేషన్లను వెంటనే అమలు చేసేందుకు భారత ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను పొందుపరిచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాజుల శ్రీనన్న నేతృత్వంలో ఢిల్లీలో చేపట్టిన బీసీల పోరుగర్జన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ లోని బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై సంఘీభావం తెలపడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగివచ్చి జనగణనలో కులగణన చేపడతామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. జాజుల శ్రీనన్న పోరాట ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, అలాగే ఇక అంతిమ పోరు జాజుల శ్రీనన్న గౌడ్ నేతృత్వంలో జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లను సాధించడమేనని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ముఖ్య నేతలు పెరుమాండ్ల శంకర్, ఏరుకొండ పవన్, కోలా ప్రతాప్, తాళ్లపెల్లి రమేష్, కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ సబ్ స్టేషన్ లో కోటి పది లక్షలతో విద్యుత్ పనులు





పెద్దవంగర,జూన్ 10, (సూర్య న్యూస్) పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ సబ్ స్టేషన్ నందు అధిక లోడును అధిగమించుటకు గాను రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయుటలో భాగంగా సబ్ స్టేషన్ నందు అదనంగా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది. దీనికి సంబంధించిన బ్రేకర్ కూడా ప్రారంభించారు. వీటి విలువ దాదాపు కోటి పది లక్షల రూపాయలు ఉంటుందని ఎస్ఈ నరేష్ తెలిపారు. వ్యవసాయ రైతులందరూ మీ సేవలో రెగ్యులరైజేషన్ చేసుకోవాలని మరియు ప్రతి ఇంటికి విద్యుత్ మీటరు ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని, మహబూబాబాద్ జిల్లా ఎస్ ఇ నరేష్ కోరారు. వ్యవసాయ బోర్లకు తప్పకుండా కెపాసిటర్లను అమర్చుకొనుట ద్వారా ట్రాన్స్ఫార్మర్ పై అధిక భారం తగ్గుతుందని,వ్యవసాయ రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందని గృహ మరియు వాణిజ్య విద్యుత్ వినియోగదారులు తప్పకుండా తమ బిల్లులను ఆన్లైన్లో చెల్లించి విద్యుత్ సంస్థకు తోడ్పడాలని ఏఈ రమేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ డి ఈ ఎం ఆర్ డి సునీత దేవి, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లకు "ముగ్గులు"



భీమదేవరపల్లి, జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. నిరుపేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్లకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు ముగ్గులు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోహిత్, హౌసింగ్ ఏఈ ప్రవీణ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లెపు మహేందర్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలకుర్తి జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)చదువు మధ్యలో మానేసిన యువతీ యువకులకు 2025-26 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ చదవడానికి ఈనెల 12-06-2025 నుండి 11-07-2025 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు.అపరాధ రుసుముతో 12-07-2025 నుండి 11-08-2025 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దీనిని గ్రామీణ ప్రాంత యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9493039703,7013925902,9959860980 నెంబర్లను సంప్రదించగలరని ఆమె కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం





కమలాపూర్ జూన్ 10 మేజర్ న్యూస్ :- కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోడేటి బిక్షపతి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ను అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వంలో బహుజన వాదం విరజిల్లుతుందని కొనియాడారు. రాష్ట్ర మంత్రి మండలిలో ఉన్నత స్థానాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నా కూడా మళ్లీ మంత్రి వర్గ విస్తరణలో ఇద్దరు ఎస్సీలైన గడ్డం వివేక్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి అవకాశం ఇవ్వగా బీసీ కోటా కింద వాకాటి శ్రీహరి ఎస్టి కోటా నుండి రామచంద్రనాయక్ కి డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బహుజనుల పార్టీ బలహీన వర్గాల పక్షపాతి అని నిరూపించిందన్నారు. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ కి బలహీన వర్గాల పట్ల ఎనలేని ప్రేమ ఉందని భారత రాజ్యాంగం మీద నడుస్తున్న ఈ దేశం ను మూడు ముక్కలు చేయాలని చూస్తున్న కేంద్రం ప్రభుత్వం అయిన బీజేపీ పార్టీ ని గ్రామ స్థాయి నుండే తుంచి వేయాలనే సంకల్పంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర తో గ్రామ గ్రామాన కలియతిరిగి ఎండగట్టడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో అగ్రవర్ణాల పక్షపాతి అయిన బిజెపితో పోరాడుతూ దొరల కుటుంబానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణకు చేసిన గాయాలకు చికిత్స చేసుకుంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను భుజాన ఎత్తుకొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజానీకం సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, సీనియర్ నాయకులు తడక శ్రీకాంత్, పుల్లూరి శ్రీనివాసరావు, డాక్టర్ మౌటం కుమారస్వామి, మాట్ల రవీందర్, చెరుపల్లి రామచంద్రం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మిల్కూరి శ్రీనివాస్, అకినపల్లి బిక్షపతి, ఓర్సు తిరుపతి, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ రెక్కల నారాయణరెడ్డి, పెరుమాండ్ల పరశురాములు, కొండ రమేష్, కొండపాక మనీష్, పల్లె సమ్మిరెడ్డి, పుల్ల శోభన్ బాబు, మారపల్లి మహేష్, కొండ తిరుపతి, గూడెపు మొగిలయ్య, భాషబోయిన రమేష్, ధర్మల సదానందం, మాట్ల రాజేష్, మారెపల్లి సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

- కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రులకు ఎన్నో అవమానాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రులకు ఎంతో స్వేచ్ఛ
- ప్రజా ప్రభుత్వంలో బీసీ లకు ఎక్కువ మంత్రి పదవులు



కమలాపూర్ జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య :- ప్రజా ప్రభుత్వంతోనే అన్నగారిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎక్కువ శాతం బీసీలకు అవకాశం ఇచ్చి బీసీ పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఉన్న ప్రేమను కనబరిచిందని హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి విష్ణుదాసు వంశీధర్ రావు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో బలహీన వర్గాల ప్రజలను వంచించారని, మంత్రులకు కూడా ఎలాంటి అధికారాలు లేకుండా నియంతృత్వ పోకడలతో వెళ్లడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే కుటుంబ పార్టీ అనే ముద్ర పడిందని జనాభా లెక్కల్లో ఒక్క శాతం కూడా లేని సామాజిక వర్గానికి చెందిన ఐదుగురికి పదవులను ఇచ్చారని గుర్తు చేశారు. బలహీన వర్గాల నుండి మంత్రులు అయిన వారికి ఎలాంటి అధికారాలు లేకుండా కుర్చీ వేసి ఒట్టి చేతులతో కూర్చో పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కాళేశ్వరం కుంభకోణంతో మామ అల్లుడు వణికిపోతున్నారని వారు జైలుకు పోక తప్పదు అని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కార్యకర్త నుండి మంత్రి వరకు ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల నుండి వచ్చిన వారికే ఎక్కువ శాతం మంత్రి పదవులు కట్టబెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలు అమలు చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి మండలంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.



**- డాక్టర్ బి.రవి రాథోడ్**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీస్ లో సమీక్ష సమావేశం**

**సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి**

మహబూబాబాద్ టౌన్ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సబ్ యూనిట్ ఆఫీసర్లతో, ఆరోగ్య సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు, టైఫాయిడ్ మొదలైన వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మండలంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నిల్వ నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్, గ్యాంబూషియా చేపల వాడకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే, తాగునీటి మైనార్టి పరీక్షలు, ఫీవర్ సర్వేలు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చెప్పారు.

ఇంతే కాక, ఆయా మండల వైద్యాధికారులు ప్రతి వారానికి నివేదికలు పంపించాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించేలా రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్లు, వడ్డ బోయిన శ్రీనివాస్, రామకృష్ణ, హెచ్ఈఓ కేలన్ స్వామి, రాపిడ్ రెస్పాండ్ స్టీమ్ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న.






హసన్‌పర్తి, జూన్ 10, మేజర్ న్యూస్ (సూర్య).హసన్‌పర్తి వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు వి.ఎన్ డైమండ్ కె.సి.జి.ఎఫ్ యిరుకుల్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమారంలోని లార్డు వృద్ధాశ్రమంలో క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. అంతర్జాతీయ అధ్యక్షుని జన్మ దిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వివిధ సందర్భాల్లో ఆర్భాటాలకు చేసే ఖర్చులను అన్నదానాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిదర పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవశంకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ అప్పని శంకర్, మాజీ అధ్యక్షులు వెలగందుల. భీష్మనాథం,మంచెన. శ్యామ్ సుందర్ వందమంది వృద్ధులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీతో అభివృద్ధి బాట

జనగామ టౌన్. జూన్ 10(సూర్య):–భారతీయ జనతా పార్టీతో అభివృద్ధి బాట.జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పాలన గడిచిన నేపథ్యంలో వారి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ 11 సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని 99% దేశంలో రోడ్ల కనెక్టివిటీ మరియు గరీబ్ కళ్యాణ్ యోజన కింద 81 కోట్ల ప్రజలకు నిత్యావసర వస్తువులు బియ్యం అందించడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా 9 కోట్ల వృద్ధులకు లబ్ధి చేకూరిందని దీనికి 40. 71 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయడం జరిగిందని అమృత్ పథకాలు రైల్వేస్టేషన్లో ఆధునికరణ తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేయడం జరుగుతుందని అందులో జనగామ జిల్లా కేంద్రంలోరైల్వే స్టేషన్ కు 25 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసిందని మిగతా నిధులు క్రమ పద్ధతిన విడుదల కావడం జరుగుతుందని అదేవిధంగా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేర్చడం జరిగిందని అదేవిధంగా హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని ఆలయం అయోధ్యలో నిర్మించి హిందువుల మనోభావాలను గౌరవించిందని మహిళలకు కేంద్ర ప్రభుత్వం 33% శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళల గౌరవాన్ని పెంచారని దేశ భద్రత విషయంలో సింధూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాను భారత్ ముందు మోకాళ్లపై నిల్చోపెట్టారని ఈ విధంగా 11 సంవత్సరాల పాలన సంక్షేమము అభివృద్ధి భద్రత రాజీ లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ పోరాటం చేస్తున్నారని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే పరిస్థితిలో లేదని నిరుద్యోగ భృతి అందని



ద్రాక్ష గానే మిగిలిపోయిందని మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని మాట తప్పారని రైతుబంధు విఫలమయ్యారని ఈ విధంగా అన్ని రంగాల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ పార్లమెంటు కో కన్వీనర్ కొంతమంది శ్రీనివాస్ డాక్టర్ కర్నూల్ బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఎల్లయ్య జిల్లా నాయకులు భాగాల నవీన్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ చిల్పూర్ మండల అధ్యక్షులు గంటి ఉపేందర్ జిల్లా మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సును సందర్శించిన మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కె. కృష్ణవేణి.







కొత్తగూడ జూన్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని ఓటాయి గ్రామంలో నిర్వహిస్తున్నా రెవెన్యూ సదస్సును మంగళవారం రోజున మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) కె. కృష్ణ వేణి సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆమె పాల్గొని సర్వే, భూ సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్ పంపిణీ, రెవెన్యూ రికార్డుల పరిశీలన వంటి అంశాలపై సదస్సుల విషయంపైఆరాతీశారు.గ్రామస్తుల సమస్యలు ధర్యాప్తు చేసి తక్షణ పరిష్కారం కైసంబంధిత అధికారులు దృష్టిసారించాలని, ఆదేశించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్, కె రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ), ఇతర రెవెన్యూ సిబ్బందిపాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి



తరిగొప్పుల జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని వ్యక్తి మరణించిన సంఘటన తరిగొప్పుల మండలంలోని అంక్షాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది తరిగొప్పుల ఎస్ఐ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం అంశాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్ (54)గత మూడు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని అప్పటి నుంచి నేటి వరకు మాత్రలు వేసుకుంటూ జీవనాన్ని గడిపేవాడు సోమవారం రోజున నొప్పి ఉండడంతో మాత్రలు వేసుకున్న తగ్గలేదు దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయాన చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం







తరిగొప్పుల జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని తరిగొప్పుల మండలంలోని పోతారం బొంత గట్టు నాగారం అంకుషపూర్ తో పాటు మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో టీచర్ల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలను చేపట్టారు వాటిలో భాగంగా సెంటర్ కు వచ్చే పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండేందుకు స్వాగతిస్తూ సెల్ఫీ లు తీసుకున్నారు మహిళా సంఘాల సభ్యులు గ్రామంలోని ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి అంగన్వాడికి సెంటర్ కు ప్రీ స్కూల్ పిల్లలందరినీ సెంటర్ కు పంపించాలని పౌష్టికమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల తహసిల్దార్ మైపాల్ రెడ్డి మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాఠశాల ఉపాధ్యాయులు మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొన్న బైక్.

### -వ్యక్తికి గాయాలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 10.మండలంలోని ఆలిగేరు బ్రిడ్జి సమీపంలో సైకిల్ పై కట్టెలు వేసుకొని లక్ష్మయ్య అనే వ్యక్తి వెళుతుండగా మహబూబాబాద్ నుండి పల్సర్ బైక్ వాహన దారుడు వెనుక నుండి అదుపు తప్పి సైకిల్ ను ఢీ కొనడంతో సైకిల్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి.టు వీలర్ నడుపుతున్న అతనికి కూడా స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. తీవ్రగాయాలతో ఉన్న లక్ష్మయ్యను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.,మండలంలోని ఆలిగేరు బ్రిడ్జి సమీపంలో సైకిల్ పై కట్టెలు వేసుకొని లక్ష్మయ్య అనే వ్యక్తి వెళుతుండగా మహబూబాబాద్ నుండి పల్సర్ బైక్ వాహన దారుడు వెనుక నుండి అదుపు తప్పి సైకిల్ ను ఢీ కొనడంతో సైకిల్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి.టు వీలర్ నడుపుతున్న అతనికి కూడా స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. తీవ్రగాయాలతో ఉన్న లక్ష్మయ్యను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టు ఖండిస్తూ జనగామ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన



### రాజకీయాలను ప్రతికా రంగానికి ముడి పెడతారా
### సీపీఐ జిల్లా కార్యర్యదర్శి సీహెచ్‌రాజారెడ్డి
### చంద్రబాబు తనగోతి తానే తవ్వుకుంటున్నారు
### సీనియర్ జర్నలిస్టు కన్నా పర్శరాములు
### కొమ్మినేని జర్నలిస్టు లోకానికి మార్గదర్శకులు

జనగామ టౌన్ జూన్ 10(సూర్య):-ఏపీ ప్రభుత్వం రాజకీయాలను పత్రికా రంగానికి ముడిపెడుతూ సీనియర్ పా త్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా ప్ర జల పక్షాన నిలబడుతున్న సాక్షి మీడియాపై దాడులు చేయించడం సహించరా నిదని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ధ్వజమెత్తారు. సాక్షి మీడియా సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ మంగళవారం జిల్లా కేం ద్రం ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టు సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరన తెలిపారు. బీజేపీ, వామపక్ష, ప్రజా సంఘాలు సంపూర్ణ మ ద్దతు తెలిపారు. నల్ల బ్యాడ్జీలతో జంక్షన్‌లో ర్యాలీ నిర్వహించి ఏపీ ప్రభుత్వాని కి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం సీహెచ్ రాజారెడ్డి మాట్లాడు తూ సాక్షి టీవీ డిబేట్‌లో పాల్గొనే వ్యక్తులు అనేక అభిప్రాయాలను వ్యక్తం చేస్తా రన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను డిబేట్ నిర్వహిస్తున్న సీనియర్ పాత్రికేయు లు శ్రీనివాస్‌పై రుద్దడం సమంజసం కాదన్నారు. డిబేట్‌లో మాట్లాడిన వ్యక్తికి, సాక్షికి ఎటువంటి సంబంధం లేదని టీవీ, పేపర్‌లో ప్రకటించినా చంద్రబా బు ప్రభుత్వం అక్రమ కేసులతో జర్నలిస్టులకు సంకెళ్లు వేయాలని చూస్తుందన్నా రు. సాక్షి పత్రికపై కక్ష తీర్చుకునేందుకు బాబు సర్కారు విషపూరిత పాలన సాగిస్తోందన్నారు. జర్నలిస్టులు, కార్మికులు, ప్రజల పక్షాన గొంతెత్తి నిలదీస్తు న్న శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేసి సీఉం బాబు క్షమాపణ చెప్పాలన్నారు. రాయకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదనే సంగతి బాబు గుర్తుంచుకోవాలన్నా రు. చంద్రబాబు తనగోతి తానే తవ్వుకుంటున్నారు

సీనియర్ జర్నలిస్టు కన్నా పర్శరాములు

జర్నలిస్టులను వేధిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనగోతి తానే తవ్వుకుంటున్నారని సీనియర్ జర్నలిస్టు, జేసీ ప్రతినిధి కన్నా పర్శరాము లు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ తీరు బాగోలేదన్నారు. రాజకీయ ఉద్దండుడిగా చెప్పుకునే బాబు, ప్రజల పక్షాన నిలబడ్డ జర్నలిస్టులను అక్రమ అరెస్ట్‌లు చేయించడం ఏంటన్నారు. ఒక సారి జైలుకు గ్సి ళ్లిన అను భవంతోనైనా బాబు తన పంథాను మార్చుకోక పోవడం విడ్డేరమన్నారు. జర్న లిస్టుతో పెట్టుకున్న ఏ నాయకుడు కూడా కాలగర్భంలో కలిసి పోయాడన్నా రు. ఈ సత్యాన్ని చంద్రబాబు నాయుడు గ్రహించాలన్నారు.

కొమ్మినేని జర్నలిస్టు లోకానికి మార్గదర్శకులు

టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గ్సి ంకటస్వామి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొన్న సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి, నేడు సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అక్రమంగా అరెస్ట్‌లు చేస్తూ పత్రికా రంగంపై గొడ్డలి పెట్టుగా మారిందని టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గ్సి ంకటస్వామి ధ్వజమెత్తారు. ఆమన మాట్లాడుతూ ప్రముఖులను అరెస్టు చేసే సమయంలో అరెస్ట్ వారెంట్ తప్పని సరని, కేవలం ఎఫ్ఐఆర్‌తో అదుపులోకి తీసుకోవడం ఏంటన్నారు. కొమ్మినేని సాక్షి సంస్థకే కాకుండా, జర్నలిస్టు లోకా నికి మార్గదర్శకులని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియోజకవర్గాల పై విశ్లేణ చేసి ఆ బుక్కులను జర్నలిస్టు లోకానికి అందించిన గొప్ప మేధావి అ న్నారు. అలాటి వ్యక్తి ని చూడకుండా అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. కొమ్మినేనిని భేషరతుగా విడుదల చేసి, క్షమాపన చెప్పని పక్షం లో మండల స్థాయి నుంచి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బాబు సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయి

బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

ఏపీలో చంద్రబాబు సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ జిల్లా అధ్య క్షులు సౌడ రమేష్ హెచ్చరించారు. జర్నలిస్టులను మద్దతు పలికిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఫరిఢ విల్లాలంటే పత్రికల పాత్ర కీలక మన్నారు. పత్రికలపై దాడులు చేస్తున్నారంటే, ప్రజాస్వామ్యం చేసినట్టుగా భా వించాలన్నారు. పాలకులు జర్నలిస్టుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నార న్నారు. పత్రికల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హె చ్చరించారు. సీనియర్ జర్న లిస్టు కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే- ఐజేయు జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి సురిగల.బిక్షపతి, టీయూడబ్ల్యుజే143 జిల్లా ప్రధాన కార్యదర్శి జాల రమేష్, హింగె మాధవరావు, భాస్కర్, కన్నారపు శివశంకర్,

గూడూరు కరుణాకర్, కిషోర్, కేమిడి ఉపేందర్, చౌదర్‌పల్లి ఉపేందర్, బండి శ్రీనివాస్‌రెడ్డి, రాణాప్రతాప్, గణేష్,జంపాల శ్రీనివాస్, సద్దనపు బాస్కర్ ,మంగ శంక ర్, సుప్రీం, యూసుఫ్, వినయ్, ఎజాజొద్దీన్, ఉదయ్ కిరణ్, మోహన్, బాబా, వెంకన్న, రాజు, నవీన్,సాంబయ్య,అశీష్, బీజేపీ నాయకులు దేవరాయ ఎల్లయ్య, పెద్దోజు జగదీష్ తదితరులు ఉన్నారు.

# 20 సం,,లుగా మూత పడిన ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం.

## ఎమ్ఈఓ దేవేంద్ర చారి




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 10.బయ్యారం మండల పరిధిలో సుమారు 22 సంవత్సరాలుగా మూతపడ్డ మోట్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ దేవేంద్ర చారి మంగళవారం పునః ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా మొట్ల గూడెం గ్రామంలో బానోత్ రాజు- బేబీ దంపతులు ఎంఈఓ ఇంటింటికి తిరిగి గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శిని, పిల్లలు తల్లిదండ్రుల సహకారంతో 13 మంది పిల్లలను పాఠశాలలో నమోదు చేయించి ,గ్రామ పెద్దల సహకారంతో, అధికారుల సహాయంతో పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగనవాడి టీచర్, రాజు , బేబీ,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## హైవే రోడ్డు ఆక్రమించి ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్న వారికి నోటీసులు జారీ-ఎస్సై తిరుపతి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 10.గత కొన్ని రోజులుగా బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఇల్లందు -మహబూబాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులకు, ఇతర నిర్మాణాలు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో కలిసి రోడ్డు అక్రమించిన వారికీ మంగళవారం పోలీసులు నోటీసులను నేరుగా అందచేశారు. నోటీసులు అందుకున్న వారు వారం రోజుల్లో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఆర్అండ్ బి రహదారి డ్రైనేజీ అవతల షాపులు ఉండాలని లేని ఎడల చట్ట పరంగా చర్యలు తీసీకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిదండి చిన్న జీయర్ స్వామిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమెరికా కు విచ్చేసిన త్రిదండి చిన్న జీయర్ స్వామిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## మీడీయా సంస్థలపై రాజకీయ కక్ష్యసాధింపు తగదు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టుకు నిరసన

### సీనియర్ జర్నలిస్టు ఈటూరి విజయ్కుమార్



దేవరుప్పుల జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య):ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేసే మీడీయా సంస్థలపై రాజకీయ కక్ష్యసాధింపు చర్యగా దాడిచేయడం అప్రజాస్వామిక చర్య అని సీనియర్ జర్నలిస్టు ఈటూరి విజయ్కుమార్ అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో వారు మాట్లాడారు. హైదరాబాద్లో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసారావు అక్రమ అరెస్టు, ఆంధ్రప్రదేశ్లో సాక్షి దినపత్రిక కార్యాలయంపై దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన దేవరుప్పుల మండల జర్నలిస్టులు. ఈ సందర్బంగా విజయ్కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా అభ్యంతరాలు ఉంటే చట్టం పరిధిలో పరిష్కరించుకునే వెసులుబాటు ఉన్న తరుణంలో అక్కడి అధికార పార్టీ నాయకులు విచక్షణరహిత దాడులకు పాల్పడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నల్ల లక్ష్మీపతి పసునూరి సత్యనారాయణ గోలి రవీంద్రెడ్డి ఊడుగు సందీప్ గుండు సుధాకర్ నల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మొలుగూరి రమేష్ మరణం చాలా బాధాకరం





## ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మొలుగూరి రమేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పటల్లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించగా మంగళవారం కామారెడ్డిగూడెం గ్రామానికి వారి పార్థివదేహం చేరుకోగా రమేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. మొలుగూరి రమేష్ మరణం చాలా బాధాకరమని అందరితో కలివిడిగా తిరిగేవారని వారి మరణ వార్త వినగానే చెల్లించిపోయారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి ఎండి కాసీమ్ కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి తీగల సత్తయ్య కత్తుల సుధాకర్ శీల తిరుమలేష్ సోమయ్య బిల్లా యాదవ రెడ్డి గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు గేమా నాయక్ చింత యాదగిరి బాషిపాక అబ్బయ్య గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మేడ విద్యాసాగర్ సులుగూరి మహేష్ తాళ్లపల్లి మహేష్ చింత పరశురాములు బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ మేడ దయాకర్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ చింత నరేందర్ మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా ఝాన్సీ రెడ్డి నియామకం






## గజమాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య):టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నియమితులైన సందర్భంగా హైద్రాబాద్ నుండి పాలకుర్తి నియోజకవర్గానికి వస్తున్న క్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో జనగామ - సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారి సింగరాజుపల్లి ప్రధాన చౌరస్తాలో ఘనస్వాగతం పలికి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అక్కడి నుంచి భారీ కాన్వాయితో దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాకు చేరుకోగా టపాసులు పేల్చి సంబురాలు జరుపుకొని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, ఝాన్సీ రెడ్డిని భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ నాయకులకు వివిధ మండలాలకు చెందిన మండల నాయకులకు కార్యకర్తలకు యువజన నాయకులకు మహిళా నాయకురాలకు పేరుపేరునా మా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండు కృష్ణ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ ఆకుల సోమనర్సయ్య జక్కుల గంగరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ వరికెల రతన్ జీ మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్ పులిగిల్ల ఎల్లయ్య దౌపాటి రవి పోతిరెడ్డి లీనారెడ్డి చిలుకూరి చంద్రమౌళి పులిపంపుల భాస్కర్ గూగులోత్ రాజేందర్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన హనుమండ్ల ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య)టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడం పై పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సీ రెడ్డి కి నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో పాలకుర్తి చౌరస్తా ప్రాంగణం మార్మోగిపోయింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి కి టీపీసీసీ ఉపాధ్యక్షులుగా పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపారు. వారి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని ఆమె అని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మరియు వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వేములపల్లి రైతు గుర్తింపుకార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ



### -కేద్రప్రభుత్వ పతకాల అమలుకు రైతు రిజిస్ట్రేషన్ అనుసందానం
### - వ్యవసాయ విస్తరణ అధికారి మురహరి దీక్షిత్ కుమార్

దంతాలపల్లి జూన్10(సూర్య న్యూస్) మండలంలోని వేములపల్లి గ్రామంలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారి మురహరి దీక్షిత్ కుమార్ ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందనీ అన్నారు,.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది రాతులకు తెలియ జేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.కావున ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీని చేపించుకొని రైతు కార్డును పొందవలసిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం కార్యదర్శి శ్రీధర్,కారోబార్ వెంకట వీరయ్య, రైతులు పాల్గొన్నారు

### సాక్షి కార్యాలయం పై దాడుల పట్ల నిరసన...



కేసముద్రం, జూన్ 10:సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టు, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళ వారం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో టి యు డబ్ల్యూజే (ఐ జేయూ), వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐజేయూ రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం,సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దూది కట్ల రామాచారి, శాగంటి శ్రీనివాస్, బాలకృష్ణ, వివిధ పార్టీల, సంఘాల నాయకులు వల్లందాస్ రవి, బొబ్బల యాకుబ్ రెడ్డి, బైరు వెంకన్న, బనిశెట్టి వెంకటేష్, సుందర్ వెంకన్న, రామడుగు ధర్మాచారి, ఎండి ఆసిం అలీ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి బదిలీ

పాలకుర్తి జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మహబూబాబాద్ టౌన్ సిఐ గా బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ స్థానంలో ఎవరికి పోస్టింగ్ ఇవ్వలేదు. మహేందర్ రెడ్డి సిఐ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సర్కిల్ పరిధిలో వారానికి ఒక పోలీస్ స్టేషన్ సైకిల్ పై సందర్శించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించారు. నేరాల నియంత్రణ ప్రజలతో స్వస్థ సంబంధాల విషయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ ప్రాంతంలో ఉత్తమ సేవలు అందించిన సీఐగా మహేందర్ రెడ్డి కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

### -ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చెట్టు పల్లి చందు



మంగపేట, జూన్ 10, సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చెట్టుపల్లి చందు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అవ్వనున్న నేపథ్యంలో సకాలంలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ అందించాలని కోరారు. అదేవిధంగా బాత్రూములు, ఫ్యాన్లు, ఫర్నిచర్ సదుపాయాలతో పాటు పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.